http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 12 ఏప్రిల్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## కూటమి ప్రభుత్వానిది
# సుపరిపాలన..

- ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నామనే నమ్ముతున్నా.
- పూలే స్ఫూర్తితో సంక్షేమ పాలన సాగిస్తున్నాం.
- సంక్షేమంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత.
- సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే సహించం.
- చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.
- నూజివీడు నియోజకర్గంపై ప్రత్యేక శ్రద్ధ.
- ఆగిరిపల్లి ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు.
- ఘనంగా పూలే జయంతి వేడుకలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం.



**అమరావతి/ఏలూరు,ఏప్రిల్ 11అగ్నిధారన్యూస్**

రాష్ట్రంలో సుపరిపాలన అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, నాపైన ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాననే విశ్వాసం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి పదవి తనకు కొత్త కాదని, సమైక్యాంధ్రలో తాను చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తనకు వేరే ఆశలు లేవని, మీ ప్రేమాభిమానాలు ఉంటే చాలని అన్నారు. మీ ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పినట్టే రుజువు చేస్తున్నానని చెప్పారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో జరిగిన మహాత్మ జ్యోతీరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

-మిగతా2లో

## ఏపీ పై బీజేపీ దృష్టి

పురందేశ్వరి కేంద్ర మంత్రి వర్గం లోకి



**అమరావతి, ఏప్రిల్ 11అగ్నిధారన్యూస్**

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ప్రమోషన్ రానుందా? బీజేపీ అధ్యక్షురాలిగా ఉంటూ కూటమితో పొత్తు ఏర్పడటంలో కీలకంగా వ్యవహరించిన పురందేశ్వరికి సముచిత గౌరవం ఇవ్వాలని కమలం పెద్దలు భావిస్తున్నారా? మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న పురందేశ్వరికి కేంద్రంలో మంత్రి వర్గం లోకి తీసుకోనున్న ట్లు సమాచారం? బీజేపీలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే పురందేశ్వరి విషయంలో పార్టీ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఆమె కోసం రెండు పోస్టులు పరిశీలిస్తున్నారని, ఆ రెండింట్లో ఏదో ఒకటి పురందేశ్వరికి కేటాయించవచ్చునని అంటున్నారు. వచ్చేవారమే ఇందుకు ముహూర్తమంటూ కమలం పార్టీ వర్గాల సమాచారం. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి దశ తిరగనుందని

-మిగతా2లో

## సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన
# మహనీయుడు జ్యోతిరావు పూలే

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :అగ్నిధారన్యూస్**

మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పూలే 198వ జయంతి (ఏప్రిల్11) సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకు న్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని రేవంత్ రెడ్డి, ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియడారు.వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధర ణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు ను కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద న్నారు. మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభు త్వం అనేక వినూత్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్ కు

-మిగతా2లో



## తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి
# నియామకం

- ఉప లోకాయుక్తగా జగ్జీవన్ కుమార్ నియామకం
- హెచ్ఆర్సీ చైర్ పర్సన్‌గా షమీమ్ అక్తర్ నియామకం
- నియామక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉప లోకాయుక్తగా బీ.ఎస్. జగ్జీవన్ కుమార్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్‌గా షమీమ్ అక్తర్ నియమితులయ్యారు. మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి. కిశోర్‌లను ప్రభుత్వం నియమించింది. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పోస్టుల భర్తీ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 5వ తేదీన సచివాలయంలో సమావేశమైన సెలక్షన్ కమిటీ అభ్యర్థుల జాబితాను పరిశీలించి వీరి పేర్లను ఖరారు చేసింది.

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

- జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు టెట్ పరీక్షలు
- పూర్తి వివరాలు ఏప్రిల్ 15న వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడి
- వెల్లడించిన పాఠశాల విద్యా శాఖ

## తమిళనాడులో బీజేపీ అన్నాడీఎంకే పొత్తు...

### పవన్ కల్యాణ్ ఏమన్నారంటే!

- తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం
- అసెంబ్లీ ఎన్నికలకు కలిసి బరిలో దిగాలని బీజేపీ, అన్నాడీఎంకే నిర్ణయం
- ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్న పవన్ కల్యాణ్



తమిళనాడు రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, అన్నాడీఎంకే పార్టీల మధ్య పొత్తు కుదిరింది. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ-అన్నాడీఎంకే కూటమికి శుభాకాంక్షలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. తమిళనాడులో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకోవడం ఆహ్వానించదగిన పరిణామం అని అభివర్ణించారు. కూటమి తరపున సీఎం అభ్యర్థిగా పళనిస్వామి పేరు ప్రకటించారని, తద్వారా పాలనాపరమైన అనుభవం ఉన్నవారికి బాధ్యతలు అప్పగిస్తామని తమిళనాడు ప్రజలకు కూటమి తెలియజేసిందని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ సందర్భంగా పళనిస్వామికి అభినందనలు

-మిగతా2లో


## ఢిల్లీలో గాలి దుమారం...
# 15 విమానాల దారి మళ్లింపు

- విమాన రాకపోకలపై ప్రతికూల ప్రభావం
- ఆలస్యంగా నడుస్తున్న విమానాలు
- విరిగిపడిన చెట్లు
- హెచ్చరికలు జారీ చేసిన అధికారులు

వివరాలు 2లో

## తన క్రికెట్ టీమ్ ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- సీబీఐటీ కాలేజీ క్రికెట్ టీమ్ ఫొటోను ఎక్స్ వేదికగా షేర్ చేసిన మంత్రి
- మేజర్ త్రో బ్యాక్ అంటూ ట్వీట్... నిలబడిన వారిలో కుడివైపు చివరణ మంత్రి



తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సీబీఐటీ కళాశాలలో తమ క్రికెట్ జట్టుకు సంబంధించిన ఒకప్పటి ఫొటోను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ఇది తన ఆర్కైవ్స్‌లో లభ్యమైందని పేర్కొన్నారు. 1986లో ఈ ఫొటో తీసి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. 'మేజర్ త్రో బ్యాక్' అంటూ ఆయన ఈ ట్వీట్ చేశారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి సామాజిక మాధ్యమంలో పంచుకున్న ఈ ఫొటోలో 13 మంది క్రీడాకారులు ఉన్నారు. ఇందులో నిలబడిన వారిలో కుడివైపు చివరన మంత్రి ఉన్నారు. ఈ ఫొటోపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. మంత్రి చాలా బాగున్నారని, శివ సినిమాలో నాగార్జునలా కనిపిస్తున్నారని పలువురు వ్యాఖ్యానించారు.

# కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన..








-మొదటి పేజి తరువాయి

**చరిత్ర మరిచిపోలేని గొప్ప వ్యక్తి పూలే :**
చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం ఆయన. 198 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి. స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనాలకు వ్యతిరేకంగా పోరాడారు. రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశారు. అంబేద్కర్ సైతం ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడిచారంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

**రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది ఎన్టీఆర్ :**
పూలే బాటలోనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాష్ట్రంలో మహిళా విద్యకు పెద్దపీట వేసి ఏకంగా మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటగా గుర్తించింది ఎన్టీఆర్. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ. టీడీపీకి వెన్నుముక బీసీలు... బీసీలను ఆదరించే బాధ్యత టీడీపీది. తనతో సహా ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్... ఇలా అందరం బీసీల కోసం ఆలోచిస్తున్నాం... వారి కోసం పనిచేస్తున్నాం.

**బీసీల రక్షణ బాధ్యత టీడీపీది :** అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో, త్వరలో బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే, గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం.

**బీసీలకు ఎంతో చేశాం... ఇంకా చేస్తాం :**
నాయి బ్రాహ్మిణ్ ఫెడరేషన్, ఎంబీసీ ఫెడరేషన్, బీసీలకు కార్పోరేషన్లు, బీసీ భవన్‌లు, బీసీలకు ప్రత్యేక ప్రణాళిక, బీసీ విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూళ్లు, మత్స్యకార పిల్లల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్లు, విదేశాల్లో చదువుకునేలా రూ.15 లక్షలు ఒక్కో విద్యార్థికి ఆర్థిక సాయం, పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కోచింగ్, అలాగే బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసింది టీడీపీ. డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతి జిల్లా నుంచి 220 మందికి కోచింగ్ అందిస్తాం. ఆదరణ-3ని తీసుకువస్తాం.

**బీసీల ఆదాయం పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు :**
బీసీల కులవృత్తులు దెబ్బతిన్నాయి. వారి ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకువస్తున్నాం. కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 2 కిలోవాట్లకు రూ.80,000, 3 కిలోవాట్లకు రూ.98 వేలు ప్రత్యేకంగా సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మిణ్‌లకు రూ.15,000 ఉన్న వేతనాన్ని రూ.25,000 వేలు చేశాం.

**ఆగిరిపల్లిలోనూ అన్నా క్యాంటిన్ :**
అందరి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్లు పెట్టాం. మీ గ్రామంలోనూ త్వరలోనే అన్నా క్యాంటిన్ పెడతాం. డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రికలు... లక్ష మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలు చేయాలనుకుంటున్నా. మా అమ్మ కష్టాలు ఎవరికీ కలుగకూడదని దీపం-2 పథకం కింద ఉచితంగా 3 సిలండర్లు ఏడాదికి ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు 'తల్లికి వందనం' పథకం కింద రూ.15,000 చొప్పున ఇస్తాం. అన్నదాతలకు మే నెల నుంచి ఏడాది రూ. 20,000 ఇస్తాం. అలాగే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో పరిహారం ఇస్తాం. సంపద సృష్టించి సంక్షేమానికి ఖర్చు పెడతాం. అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం మరింత నష్టపోతుంది.

**పార్థసారధికి అండగా ఉంటాను :**
నూజివీడు నియోజవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే వరకు మంత్రి పార్థసారధికి అండగా ఉంటాను. నూజివీడులో జనాభావృద్ధి కూడా తగ్గుతోందని, ప్రతి దంపతులు కనీసం ఇద్దరు చొప్పున పిల్లల్ని కనాలి. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో కోర్టు వివాదాల్లో చిక్కుకుపోయింది. మేము ఆ వివాదాలు త్వరగా పరిష్కారమయ్యేలా చూసి... ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

**స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు :**
సోషల్ మీడియా నేరస్తులకు అడ్డాగా మారింది. సోషల్ మీడియా ద్వారా ఎవరి వ్యక్తిత్వ హననం చేసినా వాళ్లకు అదే చివరి రోజు అవుతుంది. పిల్లలను మంచి పౌరులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి. తప్పు చేసిన వాళ్ల విషయంలో చండశాసనుడిగా ఉంటా.
వివేకానంద రెడ్డిది గుండెపోటు అని మొదట జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయా, తర్వాత తెలిసింది అది గొడ్డలి పోటు అని. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు. గత ప్రభుత్వ హయాంలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు. మా ప్రభుత్వంలో ఇచ్చిన స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోకండి.

# ఏపీ పై బీజేపీ ద్రుష్టి



-మొదటి పేజి తరువాయి

ఢిల్లీలోని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. పురందేశ్వరిని పార్టీ లక్కీ హ్యాండ్ గా ప్రధాని మోదీ భావిస్తున్నారంటున్నారు. ఏపీలో కూటమి ఏర్పడటంతోపాటు తాను మూడోసారి పీఎంగా బాధ్యతలు తీసుకోడానికి ఏపీ ఎంపీల బలమే ప్రధానం కావడంతో పురందేశ్వరికి సముచిత స్థానం కల్పించాలని ప్రధాని మోదీ ఆలోచిస్తున్నారని అంటున్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల నాటికి రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాదిలో పార్టీ బలం రెండింతలు అవ్వాలంటే పురందేశ్వరి వంటి మహిళా నాయకులను ప్రోత్సహించాలని ప్రధాని భావిస్తున్నారని అంటున్నారు. గత ఎన్నికల్లో అత్తెసరు సీట్లు రావడం, ప్రభుత్వం కొనసాగాలంటే మిత్రపక్షాల మద్దతుపై ఆధారపడాల్సిన రావడాన్ని ప్రధాని మోదీ సీరియస్ గా తీసుకున్నారని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మళ్లీ సొంతంగా గెలిచేలా బలం పుంజుకోవాలని ప్రధాని మోదీ బీజేపీ నేతలకు సూచిస్తున్నారు. ఇందుకోసం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అంటున్నారు.

ప్రస్తుతం దక్షిణ భారత్ లో బీజేపీకి పెద్దగా బలం లేదు. ఐదు ప్రధాన రాష్ట్రాల్లో కేవలం తెలంగాణ, ఏపీ, కర్ణాటకల్లో మాత్రమే బీజేపీకి ప్రాతినిధ్యం దక్కింది. కేరళ, తమిళనాడుల్లో బీజేపీ ఖాతాయే తెరవలేని పరిస్థితి. అదేవిధంగా కర్ణాటకలో గతంలో కంటే సగం సీట్లు తగ్గిపోవడంపై హైకమాండులో ఆందోళన రేపుతోంది. ఇక ఏపీలో ఎంత ప్రయత్నించినా సొంతంగా బలం పుంజుకునే పరిస్థితి లేక మిత్రపక్షాల ఓట్లపై ఆధారపడాల్సివస్తోంది. అంతో ఇంతో తెలంగాణలో బీజేపీకి కాస్త చాయిస్ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలపై బీజేపీ ఫోకస్ చేసిందని అంటున్నారు. దీంతో పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణ భారతీయులకు కేటాయించాలని కమలం పెద్దలు డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఇందుకోసం పలువురి పేర్లు పరిశీలిస్తున్నారు. తెలుగువారైన సీనియర్ నేతలు మురళీధరన్, రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వంటివారిని పార్టీ జాతీయ అధ్యక్షులను చేయాలని ప్రతిపాదనలు చేస్తున్నారు. అయితే మహిళలకు అవకాశం ఇవ్వాలని భావిస్తే పురందేశ్వరి పేరును పరిశీలించవచ్చునని అంటున్నారు. అయితే ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేకపోవడంతో పురందేశ్వరికి జాతీయ అధ్యక్ష పదవి దక్కేచాన్స్ లేదన్న వాదన వినిపిస్తోంది. కాగా, బీజేపీ రూల్స్ ప్రకారం పురందేశ్వరికి ఏపీ అధ్యక్ష బాధ్యతలను రెండోసారి కట్టబెట్టే చాన్సు ఉన్నప్పటికీ, అధిష్టానం మాత్రం ఆమె సేవలను కేంద్రంలో వాడుకోవాలని చూస్తుందని అంటున్నారు.

దీంతో పురందేశ్వరికి లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చే చాన్సు కనిపిస్తోందని అంటున్నారు. మిత్రపక్షాలకు ఈ పదవిని ఇవ్వాలని భావించినా, పార్టీకి దక్షిణాదిలో బలపడటం అత్యావసరం కావడంతో పురందేశ్వరితో ఆ పోస్టును భర్తీ చేయాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. సీనియర్ ఎంపీగా ఉండటమే కాకుండా హిందీ, ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడే సత్తా కూడా ఉండటం పురందేశ్వరికి అడ్వాంటేజ్ అంటున్నారు. అంతేకాకుండా పార్లమెంటరీ వ్యవహారాలపైనా ఆమెకు అనుభవం ఉండటంతో డిప్యూటీ స్పీకర్ పదవికి పురందేశ్వరి తగిన వ్యక్తిగా బీజేపీ పెద్దలు భావిస్తున్నారని అంటున్నారు. దీంతో వచ్చేవారమే ఆమెకు పట్టాభిషేకం జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

# ఢిల్లీలో గాలి దుమారం... 15 విమానాల దారి మళ్లింపు



-మొదటి పేజి తరువాయి

గత కొన్ని రోజులుగా తీవ్రమైన వేడితో అల్లాడుతున్న దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈరోజు సాయంత్రం ఢిల్లీ, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్లోని అనేక ప్రాంతాలలో బలమైన గాలులతో కూడిన దుమ్ము తుపాను సంభవించింది. ప్రతికూల వాతావరణం కారణంగా విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈదురు గాలుల కారణంగా ఢిల్లీకి రాకపోకలు సాగించే 15 విమానాలను దారి మళ్లించాల్సి వచ్చింది. ఎయిర్ ఇండియా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భారీ ఉరుములు, ఈదురు గాలుల కారణంగా ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపారు. ఇండిగో మరియు స్పైస్‌జెట్ విమాన సర్వీసులు కూడా వాతావరణం కారణంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి.
దుమ్ము తుపాను కారణంగా పంటలకు, బలహీనమైన నిర్మాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, ప్రయాణాలు చేయకుండా ఉండాలని సూచించింది. చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని, కాంక్రీట్ నేలపై పడుకోవద్దని, కాంక్రీట్ గోడలకు ఆనుకోవద్దని సూచించారు. విద్యుత్ పరికరాలను అన్‌ప్లగ్ చేయాలని, నీటి వనరుల నుంచి వెంటనే బయటకు రావాలని అధికారులు హెచ్చరించారు.
దుమ్ము, శిథిలాలు గాలికి ఎగిరిపడుతూ వాహనాలపై భవనాలపై కమ్ముకున్నాయి. గురుగ్రామ్‌లో తీవ్రమైన గాలి దుమారం సంభవించింది. ఢిల్లీలోని లోధి గార్డెన్‌తో సహా అనేక ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఢిల్లీ గేట్ ప్రాంతంలో ఒక చెట్టు ఆగి ఉన్న మోటార్‌సైకిల్‌పై పడింది.
ఇవాళ ఢిల్లీలో తేలికపాటి జల్లులు కురిశాయి, దీని కారణంగా వాతావరణం చల్లబడింది. సోమవారం నాడు హస్తినలో గరిష్ఠ ఉష్ణోగ్రత ఈ సీజన్‌లో మొదటిసారిగా 40 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది.
అటు, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్న ముంబయి ఇండియన్స్ ఆటగాళ్లు కూడా గాలి దుమారం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వెంటనే మైదానం వీడి డగౌట్ వద్దకు పరుగులు తీశారు.

# సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే

-మొదటి పేజి తరువాయి

మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ను అసెంబ్లీలో ఆమోదిం చడం జరిగిందన్నారు.అంతేగాకుండా మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభు త్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళా శక్తి పాలసీ ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, వారి పేరిట పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇలా ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అయి దు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు కూడా మహిళల పేరు మీద ఇవ్వడం జరుగుతుంద న్నారు

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

-మొదటి పేజి తరువాయి

తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ తెలిపిన వివరాల ప్రకారం... జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు టెట్ పరీక్షలు ర్వహించనున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలను ఏప్రిల్ 15వ తేదీన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించింది.ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జులై 22వ తేదీన ఫలితాలు విడుదల చేయనున్నారు. ఒక పేపర్ రాసేవారికి రూ. 500, రెండు పేపర్లు రాసేవారికి రూ. 1,000గా రుసుమును నిర్ణయించారు. జూన్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.తెలంగాణలో ఏడాదికి రెండుసార్లు (జూన్, డిసెంబర్) టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని గత ఏడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గత ఏడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, రెండు లక్షల మందికి పైగా హాజరయ్యారు.

# తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు...

-మొదటి పేజి తరువాయి

తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎన్డీయే పాలనా విధానాల ద్వారా రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమవుతుందని, తమిళనాడు రాష్ట్రానికి ఎన్డీయే కూటమి ద్వారా కచ్చితంగా మేలు చేకూరుతుందని స్పష్టం చేశారు.

# గోదావరి-బనకచర్లపై ఏపీ ముందుకు వెళ్లకుండా చూడండి: జీఆర్ఎంబీకి తెలంగాణ లేఖ



**గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాసిన తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ**

**పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై టెండర్లు చేపట్టకుండా చూడాలని విజ్ఞప్తి**

**ఈ నెల 7వ తేదీన జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించామని వెల్లడి**

గోదావరి - బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా చూడాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)కు లేఖ రాసింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) కార్యాలయం జీఆర్ఎంబీకి లేఖను పంపింది. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని ఆ లేఖలో తెలంగాణ కోరింది.
ఈ నెల 7వ తేదీన జరిగిన సమావేశంలో ఇదే అంశాన్ని ప్రస్తావించామని గుర్తు చేసింది. గోదావరి-బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ సభ్యులు చెప్పారని గుర్తు చేసింది. అయితే మరుసటి రోజే ఆంధ్రప్రదేశ్ జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొంది. కాబట్టి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను తక్షణమే నిలువరించాలని తెలంగాణ కోరింది.గోదావరి-బనకచర్ల అనుసంధానానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో 16ను జారీ చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ జీఆర్ఎంబీకి లేఖ రాసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీని కూడా లేఖకు జత చేసింది.

# మద్యానికి బానిసైన కొడుకు తల్లి చేతిలో హతం



**అగ్నిదారన్యూస్ ముత్తారం:** ముత్తారం మండల ముత్తారం గ్రామంలో కన్న కుమారుడి దూరలవాట్లను భరించలేని ఓ మాతృమూర్తి రొకలి బండతో కొట్టి హత్య చేసిన సంఘటన ముత్తారం పోలీస్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన మహేష్ నరేష్ 33 సం అనునతను గత కొంతకాలంగా తాగుడికి బానిసై తన భార్యతో విడాకులు కావడంతో రోజు మద్యానికి బానిసై మద్యానికి డబ్బులు కావాలని తల్లితండ్రులను రోజు వేధిస్తూ కొడుతూ బుతులు తిడుతుండేవాడు గురువారం రోజున రాత్రి 11:30 సమయంలో మద్యం సేవించి ఇంటికొచ్చిన నరేష్ నానా మాటలతో దుర్భాశలాడుతూ తన తల్లితో గొడవపడి అసభ్యకరంగా ప్రవర్తించడంతో సహనం కోల్పోయిన తల్లి పక్కనే ఉన్న రోకలి బండతో నరేష్ తలపై నుదిటిపై ఛాతి పై కొట్టడంతో తీవ్ర గాయాలు కావడంతో అతన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లగా డాక్టర్ చూసి మార్గ మధ్యలోనే చనిపోయారని తెలపడని నరేశ్ తండ్రి మహేష్ రాజయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు లక్ష్మీ పై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముత్తారం అగ్నిదారా న్యూస్ ని:** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లం గోవర్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం మరియు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా ముత్తరాం మండల సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు వారి వెంట మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమార స్వామి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బగ్గని మొగిలి, సింగిల్ విండో డైరెక్టర్స్ ఎలివక కొమురయ్య, గుజ్జ గోపాలరావు, అలగం పాపారావు,కొనుకంటి మల్లయ్య,మరియు సీనియర్ నాయకులు జక్కుల సాయి లక్కమ్ ప్రభాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటా



### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీమ్ముల తిరుపతి రెడ్డి కుమారుడు ఆల్వాల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి నివాసానికిచేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పి ంచరు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం.డి అలీమ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ప్రవీణ్, కృష్ణ,తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహా ఆ విష్కరణకి రావాల్సిందిగా ఉప్పల వెంకటేష్ కి ఆహ్వానం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామంలో ఈనెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణకు రావాల్సిందిగా మిషన్ భగీరథరాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ నీ హైదారాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, శ్యామ్ రెడ్డి, నాగేంద్రం ,మహేష్, నరసింహ, శేఖర్ ,పరశురాములు, రాజేందర్,పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

### సిపిఎం నాయకులు ఆంజనేయులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, బాలిరెడ్డి పూలమాల వేసి పార్టీ నాయకులు అందరూ నివాళులర్పించారు.

ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల మత ,వర్గ, లింగ ,వివక్ష పై పోరాడారని ఆ రోజుల్లో బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు తప్ప మిగతా కులాల వారు ఎవరు కూడా చదువుకోకూడదు అనే రోజుల్లో నిమ్నవర్గాలకు, మహిళలకు చదువు రావాలని ఉద్దేశంతో బడులు పెట్టి ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి పాఠశాలలు పెట్టించారని చదువుతోనే చైతన్యం వస్తది సమాజం మారుతుంది అని నమ్మిన గొప్ప వ్యక్తి పూలే, సత్యశోధన సంస్థ ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలు చేపట్టారని సమాజంలో ఉన్న రుగ్మతలపై అంతులేని పోరాటం చేశారని ఉన్నారు. వితంతు మహిళల కోసం శరణాలయాలు ఏర్పాటు చేశారని రాజకీయ ,ఆర్థిక, సాంఘిక, సామాజిక దురాచారాలపై ప్రజలకు అవగాహన కల్పించి పోరాడారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిఆఓజనేయులు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశు రాములు, సిఐటియు మండల కన్వీనర్ బాలయ్య నాయకులు యాదయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, కల్వకుర్తి విజయ్, సిఐటియు నాయకులు మల్లేష్, బీరయ్య, నరేష్ ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు



### ఆంజనేయ స్వామి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి
### మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణం హనుమాన్ నగర్ లోనీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో పాల్గొన్న

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ , ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు కల్వకుర్తి పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని స్వామివారి దీవెనతో వారు చల్లగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, గంప వెంకటేష్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం,డిసిసి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి , కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, ఆలయ చైర్మన్ చింతల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, వెంకటేష్, సత్యం, కిష్టయ్య, రాజు ,ఉప సర్పంచ్లు ఖాజా, శ్రీను నాయక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ప్రజల ఆరోగ్యలను కాపాడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాలే వెంకటమ్మ భర్త పేరు రాములు అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం డాక్టర్లు చాలా డబ్బులు అవుతాయి అని చెప్పడంతో స్థానిక యువజన కాంగ్రెస్ పార్టీ ప్రదీప్ రెడ్డి సహకారంతో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని కలవడం జరిగింది. వెంబడే స్పందించిన శాసనసభ్యులు ఎల్.ఓ.సి కోసం రిఫర్ చేయడంతో నిన్న మంజూరైన ఎల్.ఓ.సి. 45000-00 రూపాయల చెక్కును తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డితో కలిసి స్థానిక నాయకులు ప్రదీప్ రెడ్డి కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ నాయకులు శ్రీరాంరెడ్డి, మల్లయ్య, జాజాల నరేష్, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బతో ఉపాధి హామీ కూలి మరణం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్,:** ఎండ దెబ్బతో ఉపాధి హామీ కూలీ మరణించింది. వివరాలు ఇలా ఉన్నాయి... మహమ్మదాబాద్ కు చెందిన మాలజయమ్మ (55) గత మూడు వారాలుగా గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్తుంది. గురువారం నీరసంగా ఉందంటూ కూలీలకు తెలిపింది. రెక్కాడితే డొక్కాడని కుటుంబం కావడంతో శుక్రవారం ఉదయం యధావిధిగా ఉపాధి పనులకు వెళ్ళింది. నీరసంతో కింద పడి మరణించింది. జయమ్మకు భర్త జయ ప్రకాష్,ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలి

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్మిక శాఖ మంత్రి చిత్తరంజన్ దాస్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి అధ్యక్షుడు మేకల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల లో బీసీ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి చిత్తరంజన్ దాసు పాల్గొనడం జరిగింది. మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ, బీసీలు అందరూ సంఘటితం అయితేనే అభివృద్ధి సాధిస్తారని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా చేయాలని, ఈరోజు ప్రభుత్వం హాలిడే ప్రకటించాలని, హైదరాబాదులో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ ఎదుట మహాత్మ పూలే విగ్రహం నెలకొల్పాలని, 20,000 వేల కోట్లతో బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సప్లై సాధన కమిటీ ముఖ్య సలహాదారు ఆనంద్ కుమార్ దుర్గా ప్రసాద్ , గంగాధర్



చారి, కరెంట్ రాజు , కార్యదర్శి గోపాల్, బీజేపీ నాయకులు రామ్ భూపాల్ రెడ్డి, బాబి, నరేష్ , శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ సైదులు యాదవ్ , రేష్మ, బీసీ సంక్షేమ సంఘం పెద్ద యాదవ్, బిసి నాయకులు ధరమోని గణేష్ శ్రీనివాస్ యాదవ్, బీఎస్పీ నాయకులు గడ్డమీద వెంకటయ్య అంజి, టిఆర్ఎస్ నాయకులు మల్లేష్, మేదర సంఘం , ముదిరాజ్ సంఘం స్వర్ణ కార సంఘం , విశ్వకర్మ సంఘం, పద్మశాలి సంఘం, రజక సంఘం, సగర సంగం, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ , ఆర్టీసీ ఎంప్లాయిస్, స్వేరోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేద్దాం

## కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ ఆధ్వర్యంలో భీమ్ దీక్ష - పోస్టర్ ఆవిష్కరణ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** దేశ చరిత్రలో ప్రజా సంక్షేమానికై రిటైర్డ్ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశించిన మార్గంలో పయనిస్తూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే జ్ఞాన సమాజమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక నెట్వర్క్ స్వేరోస్ .రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఎక్స్ రోడ్డు వద్ద ఏప్రిల్ 13 సాయంత్రం 6 గంటలకు జరగబోయే భీమ్ దీక్ష బయ విమోచన దినోత్సవం ముగింపు సభ గోడ పత్రికను మార్చాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహాల దగ్గర , మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులర్పించి , తదనంతరం భీమ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఇంచార్జ్ అధ్యక్షులు చేదురువెల్లి శ్రీశైలం , మాజీ మార్కెట్ చైర్మన్ వట్టేపు బాలయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్ , యువజన సంఘం మాజీ అధ్యక్షులు డొక్క లింగం, దున్న భాస్కర్, డొక్క మల్లేశ్, బీజినపల్లి బాలరాజు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు విజయ్, డి ఎస్ పి నాయకులు చెదురుపల్లి



బంగారయ్య, పోలే నాగరాజు, మాజీ వార్డు సభ్యులు చదురవెల్లి కృష్ణయ్య, డీలర్ మార్గళ్ల రవి, ఫీల్డ్ అసిస్టెంట్ డొక్క చంద్రయ్య, యువజన సంఘం సభ్యులు చెదురుపల్లి బుచ్చయ్య, కల్వకుర్తి శ్రీశైలం,వట్టేపు గణేష్, కొత్తోళ్ళ చెన్నయ,జగన్, నరసింహ,శివ, సుధీర్, శివ, అయోధ్య, బబ్లు, నర్సంపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 198 వ జయంతి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్,/గండీడ్:** గండీడ్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అణగారిన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మరియు మండల అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 11, 1827 సంవత్సరం మహారాష్ట్ర లో జన్మించిన జ్యోతిరావు పూలే భారతదేశంలో కుల వివక్షను నిర్మూలించాలని, మహిళ విద్య అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని అన్నారు ఆయన సేవలను గుర్తు చేసుకోన్నారు ఆయన తన జీవితాన్ని విద్యా మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంకితం చేశారని ఆయన భావితరాల అభివృద్ధి కోసం చూపిన మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని నాయకులు సూచించారు సమాజాన్ని పిడిస్తున్న చెడులపై పోరాటానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయన 63 సంవత్సరాల వయసులో మహాత్మా అనే బిరుదును జ్యోతిరావు పూలే కు అందజేశారని వివరించారు ఆయనకు



భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మండల అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య, కొండాపూర్ చెన్నయ్య, ఆశిరెడ్డి పల్లి చంద్రయ్య,శంకరమొల్ల ఆనంద్,ప్రకాష్, నరేష్, వెంకటేష్, భాస్కర్, పెంటయ్య, వెంకటయ్య,నర్సిములు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో లబ్దిదారుడు చిక్కొండ పెద్ద మల్లయ్యకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో 60,000/- రూపాయల చెక్కును వారి అల్లుడు చెన్నయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎముక రవి, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యాం సుంధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు గుమ్మకొండ బాల్ జంగయ్య, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు గుమ్మకొండ మహేంద్ర, నాపమల్లయ్య, డొక్కా జంగయ్య, మాజీవార్డు సభ్యులు పట్టపర్ల సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎముక శ్రీహరి, చిక్కొండ శ్రీశైలం, గుమ్మకొండ రామకృష్ణ,యర సురేష్, కొమ్మగొని గోపాల్, గుమ్మకొండ వెంకటయ్య, నాప కోటయ్య, యారా రాధాకృష్ణ, కొప్పుల అంజయ్య, పెరుమల్ల శ్రీశైలం పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం లో గ్రామ సంపార్క్ అభియాన్ కార్యక్రమం



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్,:** 11/4/2025 నాడు బీజేపీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు గ్రామ సంపర్క అభియాన్ కార్యక్రమం మండలం లో బీజేపీ మండల అధ్యక్షులు ముస నరసింహ ఆధ్వర్యంలో సంగాయపల్లి గ్రామం లో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి చెబుతూ.. సంగాయపల్లి తండాలో రేషన్ షాప్ సందర్శించి సెల్ఫీ విత్ మోడీ. పేదల కొరకు ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న మోడీ. కి ధన్యవాదములు తెలుపుతూ మండల పరిధిలో 6 గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది

రానున్న రోజుల్లో స్థానికి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గ్రామాల్లో బీజేపీ పాలనా తేవాలని కోరారు బీజేపీ జిల్లా నాయకులు కుర్వ కృష్ణ. పవన్ కుమార్.వెంకట్ రెడ్డి పల్లి.జయవర్ధన్ రెడ్డికంచన్ పల్లి . ఈశ్వర్పెద్ద తాండ .రమేష్ చౌదర్పల్లి అనురాధ.గదిరియల్. గ్రామాల్లో బీజేపీ బూత్ సభ్యులతో కలిసి. రేషన్ షాప్ లు. దేవాలయాల్లో స్వచ్ఛ భారత్. చేస్తు. అంగన్ వాడి కేంద్రాలు సందర్శించడం జరిగింది

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**అగ్ని ధారా న్యూస్ కమాన్పూర్ :** శుక్రవారం కమాన్పూర్ మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బోనాల వెంకన్న బీసీ మండల అధ్యక్షుడు పొన్నం నవీన్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్క రవీందర్ అంబేద్కర్ సంఘ మండలాధ్యక్షుడు అంబటి కనకన్న మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మణులు గీ సా సంపత్ కుమార్ యూసిపులల్లు జంగాపల్లి రాజేష్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ మల్యాల నరేష్ గౌడ్ మానుక ఓదెలు మట్ట నరసయ్య జంగాపల్లి రవి చెప్పకుర్తి కనకయ్య మాజీ వార్డ్ సభ్యులు సుంచు శ్రీనివాస్ కాసరవి దాసరి శంకర్ కునమల్ల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులకు సెలవు లేదు

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :** రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు శనివారం నుండి సోమవారం వరకు వరకు మూడు రోజులు అధికారిక సెలవులు కావడంతో రాజీవ్ వికాసానికి సంబంధించిన దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఈ సెలవు రోజులలో కూడా సమర్పించవచ్చునీదరఖాస్తులు స్వీకరించడానికి ఏప్రిల్ 14వ తేదీ వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకుమండలపరిషత్సుల్తానాబాద్లోసంబంధిత ఉద్యోగి అందుబాటులో ఉంటారనీ రాజీవ్ యువ వికాసం కొరకుదరఖాస్తుచేసుకునేదరఖాస్తుదారులు సెలవు రోజుల్లో కూడా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చునీ సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా పూలే విగ్రహావిష్కరణ



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** గోదావరిఖనిలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.సింగరేణి అర్జీవన్ జిడికే ఓసిపి5 లో జరిగిన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,అర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ తో కలిసి పూలే విగ్రహావిష్కరహాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడతూ జ్యోతీరావు గోవిందరావ్ పూలే వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని,గతంలో బీసీ లపై ఎన్నో అవమానాలు, అనిచివేతకు గురయ్యేవారని గుర్తు చేశారు.బీసీ అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు.సింగరేణి సంస్థలో కుడా తమ సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, సింగరేణిలో బిసి ఉద్యోగులకు సంబందించి రావలసిన అన్ని బెన్ఫిట్స్ లను తప్పకుండా సాదిస్తామని,బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని సూచించారు.బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినఎస్.బిసిఈఎ ఫౌండర్ ఫౌండర్ పంజాల శ్రీని వాస్,ఎస్.బిసిఈఎ ప్రసిడెంట్ వసంత్ కుమార్,బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్,పిఒ చంద్ర శేఖర్,ఎస్.ఓ.ఎం అనిల్ గబాలే,దిటి చంద్ర మౌళి,మల్లేశం,జనరల్ సెక్రటరి వూట్ల దేవా చారి,ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం,నాయకులు సదానందం,రాజి రెడ్డి,యాదగిరి సత్తయ్య,ఖయ్యూం,వడ్డేపల్లి శంకర్,మోహన్,పెంచాల తిరుపతి,గుర్రం ప్రభుదాస్,మహంకాళి స్వామి ,పెద్దేల్లి ప్రకాష్,ఎసిపి మడత రమేష్,మెండె రమేష్,బిసి పిట్ సెక్రటరి చిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిభాపూలే జయంతి

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య అధ్యక్షతన బిఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాతంగి అశోక్ , విశిష్ట అతిథులుగా జిల్లా ఇన్చార్జీలు వరికిల్ల మల్లేష్ , పేగ నరేష్ లు హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన ఉద్యమాల గురించి వివరించారు ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపల్లి బాబు, కార్యదర్శి నక్క తిరుపతి, జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత కేల్ బహుజన్, మాజీ జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి నియోజకవర్గం ఇంఛార్జి సిపెల్లి కొమరయ్య, అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య, రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్, అధ్యక్షుడు జనగామ లింగయ్య, ప్రధాన కార్యదర్శులు సాతూరి అనిల్, మారుపల్లి రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రాముల శారద, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, పాలకుర్తి మండల అధ్యక్షుడు నలగంటి శ్యామ్, సీనియర్ నాయకులు పోగుల ఆనంద్, ఉప్పులేటి పర్వతాలు, చీకటి తిరుపతి,రఘువీర్,జనగామ మల్లేష్,బీవీఫ్ జిల్లా ఇంచార్జీ మచ్చ రాహుల్,సందీప్,వంశీ,అవినాష్ లు పాల్గున్నారు

# ఆధునిక భారత చరిత్రలో మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు- పూలే

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** ఆధునిక భారత చరిత్రలోనే మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు అన్నారు . ఈ మేరకు శుక్రవారం రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు మొదట జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో పీడిత, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. సమాజంలో మహిళల పట్ల వివక్ష, అంటరానితనం,సాంఘిక దురాచారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే పోరాడారని తెలిపారు. ముఖ్యంగా విద్య లేకపోవడంతో జ్ఞానం లేకుండా పోయిందని జ్ఞానం లేకపోవడంతో నైతికత లోపించిందని నైతికత లేకపోవడంతో ఐక్యమత్యం లేకుండా పోయిందని ఐక్యమత్యం లేకపోవడంతో శక్తి లేకుండా పోయిందని శక్తి లేకపోవడంతోనే శూద్రులు అనబడే ఇప్పటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అధోగతి పాలయ్యారని, జ్ఞాన సమూపార్జనకు విద్య ఒక్కటే మార్గమని, ఎన్నో విద్యాలయాలు నెలకొల్పి శూద్రులకు, స్త్రీలకు విద్యని అభ్యసింప చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్ జిమ్మిడి అశోక్ జిమ్మిడి శాంతి కుమార్ దుర్గం వెంకట నరసయ్య చందనగిరి శివప్రసాద్, నాస సునీత, మూడవ డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

**అగ్నిధార న్యూస్, (రామగుండం ) :** స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిబాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రామాకాంత్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంఘసంస్కర్తగా పూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకై మరియు అణగారిన వర్గాల అభివృద్ధికై చేసిన సేవలను కొనియాడారు మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు వకృత పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, అధ్యాపకులు డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ రవి, అజయ్ కుమార్, యాదయ్య మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్ మరియు ఎంబీఏ, ఎం కామ్, ఎమ్మెస్సీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా పూలే విగ్రహావిష్కరణ

**అగ్నిధార న్యూస్, (రామగుండం):** గోదావరిఖనిలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.సింగరేణి అర్జీవన్ జిడికే ఓసిపి5 లో జరిగిన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,అర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ తో కలిసి పూలే విగ్రహావిష్కరహాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడతూ జ్యోతీరావు గోవిందరావ్ పూలే వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని,గతంలో బీసీ లపై ఎన్నో అవమానాలు, అనిచివేతకు గురయ్యేవారని గుర్తు చేశారు.బీసీ అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు.సింగరేణి సంస్థలో కుడా తమ సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, సింగరేణిలో బిసి ఉద్యోగులకు సంబందించి రావలసిన అన్ని బెన్ఫిట్స్ లను తప్పకుండా సాదిస్తామని,బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని సూచించారు.బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్.బిసిఈఎ ఫౌండర్ ఫౌండర్ పంజాల శ్రీనివాస్,ఎస్.బిసిఈఎ ప్రసిడెంట్ వసంత్ కుమార్,బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్,పిఒ చంద్ర శేఖర్,ఎస్.ఓ.ఎం అనిల్ గబాలే,డిటి చంద్ర మౌళి,మల్లేశం,జనరల్ సెక్రటరి వూట్ల దేవా చారి,ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం,నాయకులు సదానందం,రాజి రెడ్డి,యాదగిరి సత్తయ్య,ఖయ్యుం,వడ్డేపల్లి శంకర్,మోహన్,పెంచాల తిరుపతి,గుర్రం ప్రభుదాస్,మహంకాళి స్వామి,పెద్దేల్లి ప్రకాష్,ఎసిపి మడత రమేష్,మెందె రమేష్,బిసి పిట్ సెక్రటరి చిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై మున్సిపల్ కార్పొరేషన్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎస్ టి పి (సెవెరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) అధికారులు,కార్పొరేషన్ లోని డిస్ట్రిక్ట్ ఇంజనీర్,అసిస్టెంట్ ఇంజనీర్ లు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జాప్యం జరుగుతున్నాయని,సకాలంలో పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం,పారిశుద్ధ్య సేవలు మెరుగవడం,తాగునీటి సరఫరా,డ్రైనేజ్ వ్యవస్థల అభివృద్ధి వంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.ఇరిగేషన్ శాఖ పనులు రైతులకు వాడుకకు అందుబాటులో రావాలన్న ఉద్దేశంతో వాటిని వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని, నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు జరిగేలా చూడాలన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికుల కు పని వేళలు మార్చండి.

**ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్.**

**అగ్నిధార న్యూస్ (రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున పని వేళలు మార్చాలాని సింగరేణి ఆర్జీ వన్ యాజమాన్యం కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారుల కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం కాంట్రాక్టు కార్మికుల తో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులు విధులు నిర్వహించే సమయంలో ఎండ వేడికి, వడ గాలులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం గతంలో వలే వేసవి కాలంలో కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు ఉదయం 7 గంటలకు వచ్చే వారికి 6 గంటలకు, 8 గంటలకు వచ్చే వారికి 7 గంటలకు మార్చాలని అదేవిధంగా వారికి మజ్జిగ పాకెట్స్ మరియు తవల్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, వేసవి లో వారి ఆరోగ్యాలను కాపాడే విధంగా యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కోట వెంకన్న, హరిక్రిష్ణ, చారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయముతో పనిచేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు, మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం నగల పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని రాజేష్ టాకీస్ సమీపాన గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, తిప్పారం శ్రీనివాస్,శ్రీ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర జాతీయ నాయకులు, మైస రాజేష్ కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై, యాకయ్య, లు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడారు, బీసీలు సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్న కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంపూర్ణ మద్దతును సహకారాన్ని అందిస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం చేపట్టిన పథకాలు తూచా తప్పకుండా అమలు చేయడం కోసం కృషి చేస్తుందన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, నాయకులు బూడిద మహేందర్ శనిగరపు రామస్వామి, ఎక్కిరాల రమేష్, ఈర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# చరిత్ర తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేం

- అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసిన పూలే
- చర్చించకపోతే బానిసత్వంలోనే మన బతుకులు
- ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్ యాక్ట్‌లా
- రాజ్యాంగం తెలువకుండా ఆంక్షల పాలన చేస్తుండ్లు
- మహనీయుల ఆలోచన విధానం అర్థమయ్యే వరకు మా పోరాటం
- దీక్షాపరులు గ్రామగ్రామాల మహనీయుల చరిత్రను చాటి చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**అగ్నిధార న్యూస్ మంథని :** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని, వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. తన తుది శ్వాస విడిచే వరకు అణగారిన వర్గాల కోసమే ఆలోచన చేశాడని, చివరకు తనకు పిల్లలు వద్దని, దేశంలోని పిల్లలందరూ తన పిల్లలని బావించి తన బార్య సావిత్రీబాయికి పిల్లలు పుట్టకుండా పసరు మందు తాగించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తన కుమారుడు చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని, అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, కోమురం బీం, జగ్జీవన్‌రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే ఇంకా బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయని, బహుజన బిడ్డలకు ఎలాంటి అవకాశాలు రావని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ఇంకా పందులు కూడా ఉండలేని గుడిసెల్లో పేదలు ఉంటున్నారంటే అందుకు కారణం ఇక్కడి పాలకులేనని, తనలాంటి వారు బంగ్లాల్లో ఉన్నా ఇంకా 99శాతం పేదలు పూరిగుడిసెల్లోనే ఉండటానికి వారే కారణమని ఆయన అన్నారు. మహనీయులను మనం అర్థం చేసుకోకపోవడం, పాలకుల పరిపాలనను తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈ మట్టిలో పుట్టిన ప్రతి వ్యక్తికి ఓటు ఉండాలని గొప్పగా ఆలోచన చేసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకుని పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం మొదలు పెట్టి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నారో అదే తరహాలో నియోజకవర్గంలో చరిత్రను సృష్టించే చరిత్రకారులు తయారు కావాలన్నారు. ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తోందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఆనాడు పోలీసులు కేసులు పెడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అనేక ఆరోపణలు చేశారని, గంజాయి పెట్టించే కుట్రలు చేస్తేనే పోలీసులు కేసు పెట్టారనే విషయాన్ని గుర్తించాలన్నారు.కానీ ఈనాడు తమ ఆకలి, హక్కుల కోసం శాంతి యుతంగా రోడ్లపైకి వచ్చి మాట్లాడితేనే కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ అసలు రాజ్యాంగంలో ఏం ఉందో చెప్పడం లేదని, ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే రాజ్యాంగం అనుసరించకుండా తమపై కేసులు పెట్టిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మహనీయుల మాసంలో ఉత్సవాలు జరుపుకోకుండా పోలీస్ యాక్ట్ పెట్టడం ప్రజాస్వామ్యానికే చీకటి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అవే పరిస్థితులు మళ్లీ వచ్చాయని, ఆంక్షలతో పరిపాలన చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా పోరాటం చేస్తుంటే తమ గొంతునొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి తెలియకుండా పాలన చేస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దోపిడి పాలన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సంవిదాన్ బచావ్ అంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనిలో జరుగుతున్న తీరుపై స్పందించాలని, ఇక్కడ సంవిదాన్ ద్వంసం అయిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజల ఆకలి తీర్చడం కోసం అంబేద్కర్ అందించిన ఓటు విలువ తెలిపేందుకు తుదిశ్వాస వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు. మహనీయుల దీక్ష స్వీకరించిన దీక్షాపరులు గ్రామగ్రామాన వెళ్లి మహనీయుల ఆశయాలు, ఆలోచన విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, డ్రెస్ కోడ్‌తో గడపగడపకు వెళ్లి మహనీయుల చరిత్రను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మంథని పోలీస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలో ఏఎస్సై పి.మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం రోజున క్లీన్,గ్రీన్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించారు.పట్టణంలో పండ్ల షాపులు నిర్వహించే వ్యాపారస్తులు మున్సిపల్ కాంప్లెక్స్ లకు ఇచ్చిన పరిధిని దాటుతూ రోడ్డును ఆక్రమణ చేస్తూ వాహనదారులకు,ప్రజలకు ఇబ్బంది గురిచేస్తున్నారనే పలు పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు స్పందించి పోలీసు సిబ్బందితో నివారణ చర్యలు చేపట్టారు.ఈ సమస్యపై స్పందించిన పోలీస్ సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.


# మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన స్మరించుకుంటూ ఆయన చేసిన కార్యక్రమాలు సంఘసంస్కర్త కుల వివక్షపై పోరాడిన యోధుడు వెనుకబడ్డ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన చేసిన కార్యక్రమాలు పూర్తితో ఎంబీసీ కుల సంఘం ఆధ్వర్యంలో వాటర్ బాటిల్ బటర్ మిల్క్ రాగిజావ ఏర్పాటు చేసిన ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు రామ్ జోషి హనుమంతు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు అక్కడికి విచ్చేసిన నాయకులకు ప్రజలకు తమ వంతు సేవగా ఎండాకాలంలో నిరంతరంగా రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని ఎంబీసీ కుల సంఘం జిల్లా అధ్యక్షులు రామ్ జోష్ హనుమంతు తెలిపారు.

# జ్యోతి బా ఫూలే దార్శనికత కలిగిన సామాజిక సంస్కర్త

**ఫూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్న వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిబాపూలే భారతదేశంలో కుల వివక్షతను, మహిళా విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే ఆయన సేవలను మననం చేసుకున్నారు ఆయన తన జీవితాన్ని విద్య మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంకితం చేశారని ఆయన భావితరాల అభ్యున్నతి కోసం చూపిన మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే సూచించారులిసమాజాన్ని పీడిస్తున్న చెడులపై పోరాడటానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయన 63 సంవత్సరాల వయస్సులో మహాత్మా అనే బిరుదును జ్యోతిరావుపూలేకు అందజేశారని ఎమ్మెల్యే వివరించారు జ్యోతిభా ఫూలే జయంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే కోరారు

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**అగ్ని ధారా న్యూస్ కమాన్పూర్ :** శుక్రవారం కమాన్పూర్ మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బోనాల వెంకన్న బీసీ మండల అధ్యక్షుడు పొన్నం నవీన్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్క రవీందర్ అంబేద్కర్ సంఘ మండలాధ్యక్షుడు అంబటి కనకన్న మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మణులు గీ సా సంపత్ కుమార్ యూసిపులల్లు జంగాపల్లి రాజేష్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ మల్యాల నరేష్ గౌడ్ మానుక ఓదెలు మట్ట నరసయ్య జంగాపల్లి రవి చెప్పకుర్తి కనకయ్య మాజీ వార్డ్ సభ్యులు సుంచు శ్రీనివాస్ కాసరవి దాసరి శంకర్ కునమల్ల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు

## 650-2 లో దొంగ పట్టాలతో అనాధికారికంగా నిర్మాణం చేపడుతున్న వాటిని తొలగించాలి...





సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా )** ధర్మవరం పట్టణంలో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్స్ కార్మికుల ఇళ్ల పట్టాల విషయంలో న్యాయం చేయాలని ఈరోజు పట్టణంలో స్థానిక కాలేజీ సర్కిల్ నుండి కళాజ్యోతి ఎన్టీఆర్ సర్కిల్ గాంధీనగర్ సర్కిల్ మీదుగా మున్సిపాలిటీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మున్సిపాలిటీ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు, చేతి వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవి కుమార్,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్. ఎలక్ట్రానిక్స్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజులు లక్ష్మీనారాయణ తాజ్ ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాటమయ్య హాజరు కావడం. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ సర్వేనెంబర్ 650 -2 లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రానిక్ కార్మికులకు రెండు ఎకరాలు భూమి ప్రభుత్వం కేటాయించింది. కానీ భూమి విలువ పెరగడంతో కొంతమంది అక్రమదారులు ఆక్రమించడానికి దొంగ పట్టాలు సృష్టించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. సాక్షాత్తు వీటి పైన తాసిల్దార్ అవన్నీ కూడా ఫేక్ పట్టాలుగా గుర్తించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు ఫేక్ పట్టాలతో భూ ఆక్రమణ చేసి నిర్మిస్తున్న వాటిని తొలగించి కార్మికులకు న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా నాయకులు లలితమ్మ,లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రానిక్ నాయకులు భాష,అన్వర్,ఆంజనేయులు,ప్రకాష్, చిన్న, సిపిఐ నాయకులు శ్రీధర్,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి నిలువుటద్దం ఆర్ పి ఎఫ్ సీఐ కుమార్.



-బదిలీపై వెళ్లడం బాధాకరం -ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు

వీడ్కోలు కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ చల్లా నరసింహనాయుడు.

**ధర్మవరం,(శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్11 :** ధర్మవరం రైల్వే ఆర్పీఎఫ్ సిఐగా పనిచేసిన బోయ కుమార్ నీతి నిజాయితీకి నిలువుటద్దమని, అటువంటి వ్యక్తి తమకు అత్యంత సన్నితుహితులని, అటువంటి వ్యక్తి బదిలీపై వెళ్లడం బాధాకరమని రైల్వే స్టేషన్ మాస్టర్ చల్ల నరసింహనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ పి ఎఫ్ సి ఐ బోయ కుమార్, కానిస్టేబుళ్లు రామ్ కుమార్, మహేష్ బదిలీపై వెళ్లడంతో వారికి ఘన సన్మాన కార్యక్రమం స్టేషన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రైల్వే ఆర్పీఫ్ స్టేషన్ సిబ్బంది, క్యాటరింగ్ నిర్వాహకులు బొట్టు కిష్ట, జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి లింగప్ప, వీరన్నలు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎంఆర్ చల్లా నరసింహనాయుడు, సిఎండబ్ల్యూ ఎస్ఎస్సి మార్కండేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వేలో వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది వారిని ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.నరసింహనాయుడు మాట్లాడుతూ సిఐ బోయ కుమార్ విధుల పట్ల బాధ్యతగా పనిచేస్తూ స్టేషన్లో అందరి మన్ననలు పొందడం అందులోనూ తనకు ఎంతో సన్నిహితులుగా ఉండడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. అటువంటి వ్యక్తి బదిలీపై చిత్తూరు జిల్లాకు వెళ్లడం బదిలీలో. వెళ్లడం బాధాకరమన్నారు. అయితే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పకుండా. అదేవిధంగా కానిస్టేబుల్ రామ్ కుమార్ అనంతపురానికి మహేష్ సికింద్రాబాద్కు బదిలీపై వెళ్లడం జరుగుతోందన్నారు. వీరు రైల్వేస్టేషన్లో తమ విధులను నిక్కచ్చిగా వ్యవహరిస్తూ పలువురి మన్ననలు పొందడం అదో ప్రత్యేక అనుభూతి అన్నారు. మీరు స్థానంలో వచ్చే అధికారులు సిబ్బంది మీరు స్థానంలో వచ్చే అధికారులు సిబ్బంది కూడా తన విధులను బాధ్యతగా నిర్వహిస్తారనే అపారమైన నమ్మకం అందరిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ కుమార్, కోటేశ్వరరావు, ఏఎస్ఐలు యాదయ్య, వెంకట్రావు ఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ విమానాశ్రయం వెలవెల

### ఎడాపెడా సర్వీసులకు మంగళం

### ఏప్రిల్ 1 నుంచి విజయవాడకు విమానాల నిలిపివేత

### మే 1 నుంచి మలేసియా, బ్యాంకాక్ సర్వీసలూ బంద్

### ఆర్థిక, పారిశ్రామిక రాజధానిగా విశాఖకు పేరు

### సర్వీసులు పెంచాల్సింది పోయి తగ్గించడంపై అసంతృప్తి



రాష్ట్ర ఆర్థిక రాజధాని.. ఐటీ హబ్.. టూరిజం కేపిటల్.. ఫార్మా సెంటర్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నానికి విమాన సర్వీసులు ఒక్కొక్కటిగా రద్దయిపోతున్నాయి. కొత్త సర్వీసలు రావలసింది పోయి.. ఉన్నవాటినే తీసేయడం ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదు..! విశాఖపట్నం నుంచి ఇంతకుముందు ఐదు అంతర్జాతీయ విమాన సర్వీసలు (దుబాయ్, సింగపూర్, మలేసియా, శ్రీలంక, బ్యాంకాక్) నడిచేవి. కరోనా సమయంలో అవన్నీ ఆగిపోయాయి. ఆ తర్వాత సింగపూర్, మలేసియా, బ్యాంకాక్ సర్వీసలను పునరుద్ధరించారు. దుబాయ్ విమానం కూడా తెస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారు. అది నెరవేరక ముందే ప్రస్తుతం ఉన్న మూడు సర్వీసుల్లో రెండింటికి బుకింగ్స్ నిలిపివేశారు. మే ఒకటో తేదీ నుంచి మలేసియా, బ్యాంకాక్ సర్వీసులు నడపడం లేదని ఎయిర్ ఆసియా ప్రకటించింది. అంటే విశాఖకు ఒకే ఒక అంతర్జాతీయ సర్వీస్ (సింగపూర్ విమానం) మిగులుతుందన్నమాట.

**విజయవాడ విమానాలూ రద్దు**

విశాఖపట్నం నుంచి విజయవాడకు ఇండిగో ఎయిర్‌లైన్స్ రోజూ ఉదయం రెండు సర్వీసులు నడుపుతోంది. వాటిని ఈ నెల ఒకటో తేదీ నుంచి నిలిపివేసింది. కారణాలు వెల్లడించలేదు. ఇప్పుడు విశాఖ నుంచి విజయవాడ వెళ్లాలంటే రైళ్లు లేదా బస్సులే ఆధారం. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేసరికి విశాఖ విమానాశ్రయాన్ని పూర్తిగా ఖాళీ చేయాలనే ఉద్దేశంతోనే ఇలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. 'విజయవాడకు విమానాలు రద్దు చేయడం వల్ల రాజకీయ నాయకులతో పాటు అధికారులు, వ్యాపారులు కూడా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే విజయవాడ విమాన సర్వీసలు పునరుద్ధరించాలి' అని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కోరారు.

**కేంద్ర మంత్రి స్పందించాలి**

'విశాఖకు పారిశ్రామిక నగరంగా బ్రాండ్ ఇమేజ్ ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక అది మరింత పెరిగింది. కానీ ఇటు చూస్తే అంతర్జాతీయ విమాన సర్వీసులతో పాటు రాజధాని సర్వీసులు కూడా తీసేశారు. తక్షణమే మంత్రి రామ్మోహన్‌నాయుడు స్పందించి వాటిని పునరుద్ధరించాలి.'

– టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఓ.నరేశ్‌కుమార్

# పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి భరోసా.







### గ్రామంలో కుల వృత్తుల వాళ్ళని పని ప్రదేశంలో కలిసిన సీఎం.



**అగిరిపల్లి/ఏలూరు, ఏప్రిల్, 11(** ఏలూరు జిల్లా అగిరిపల్లి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీ4 సర్వే లో భాగంగా కులవృత్తుల వారిని పని ప్రదేశంలో కలుసుకున్నారు. అగిరిపల్లి మార్కెట్ సెంటర్ లో సెలూన్ షాపు నిర్వహిస్తున్న గ్రామంలోని బత్తుల జగన్నాధం సెలూన్ షాపునకు వెళ్లి వారి వివరాలను అడిగితెలుసుకున్నారు. కుల వృత్తిలో ఎన్ని సంవత్సరాల నుండి ఉంటున్నారు, వారి రోజూ వారి ఆదాయం, పిల్లలు, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జగన్నాధం సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆగిరిపల్లిలోని యాదవ బజారులో బంగారు కుటుంబంలో ఉన్న నక్కనబోయిన కోటయ్య ఇంటికి వెళ్లి కోటయ్యతో మాట్లాడారు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, వారికి పెళ్లిళ్లు అయ్యాయని, 4గురు మనవాళ్ళు ఉన్నారని ముఖ్యమంత్రికి తెలిపారు. తనకు మూడు నాలుగు పాడి గేదెలున్నాయని, 20 గొర్రెలు ఉన్నాయని తానూ, తన పిల్లలు వారి కుటుంబాలు మొత్తం పాడి గేదెలు, గొర్రెల పైన వచ్చే ఆదాయంతోనే జీవిస్తున్నామని కోటయ్య ముఖ్యమంత్రికి విన్నవించారు. గొర్రెల పెంపకానికి షెడ్ మంజూరు చేస్తామని, పిల్లలను చదివించాలని ముఖ్యమంత్రి కోటయ్యకు సూచించారు. పేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు తాను పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నానని, వారి కుటుంబం పరిస్థితులు మెరుగుపరిచి, ఆర్థికభివృది కి తోడ్పాటు అందిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కోటయ్య ఇంటిలోకి గేదెలకు గడ్డి వేశారు. ఇంటి పరిసరాలను పరిశీలించారు. కోటయ్య కుటుంబ సభ్యులు అందరితో ముఖ్యమంత్రి సెల్ఫీ దిగారు.

# గ్రామాలలోమౌలికసదుపాయాలకల్పనకైఅవిశ్రాంతంగా పనిచేస్తా

### ఎమ్మెల్యే బత్తుల బలరాం కృష్ణ





**కోరుకొండ ఏప్రిల్ 11** తూర్పు తూర్పుగోదావరి జిల్లా రాజానగరంనియోజకవర్గంలోని గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాల కల్పనకై అవిశ్రాంతంగా పనిచేస్తానని,అలాగే నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తు బలరామకృష్ణపేర్కొన్నారు.

శుక్రవారం మధ్యాహ్నం కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపుహాలులో మండలంలోని పలు శాఖల అధికారులతోనూ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామాలలోని పలు సమస్యలను లేవనెత్తి పూర్తికాకుండా నిలిచిపోయిన పనులపైన, ఇంకా గ్రామాలలో కావలసిన అభివృద్ధి పనుల పైన సమగ్రమైన సమాచారం, పూర్తి వివరాలతో తనకు అందించాలని మండల ప్రజా పరిషత్ అధికారులకు సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ,ఒక నిబద్ధతతో మంచి విజన్ కలిగిననాయకుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎన్నికల ముందు ఏమి హామీలు ఇచ్చారు వాటిని అమలుపరిచే విధంగా కృషి చేస్తున్నటువంటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువత అభ్యున్నతికి ఎటువంటి టెక్నాలజీతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లి, సంపన్న దేశమైన అమెరికా లాంటి దేశాలతో సమఉజ్జిగా నిలవాలన్న కాంక్షతో నిరంతరం శ్రమిస్తున్న యువనాయకులు నారా లోకేష్ ల నేత్రత్వంలో రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలతో,అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళు తున్నారన్నారు.అలాగేఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా రాజానగరం నియోజకవర్గంలోని మరిన్ని రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇటీవల కాలంలో కొన్ని రోడ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. మూడు నాలుగు నెలల్లో శంకుస్థాపన చేసిన రోడ్లన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, త్రాగునీరువంటివాటిపైదృష్టి పెట్టకపోవడంతో తమకు పని భారం ఎక్కువైందన్నారు.

అలాగే గ్రామాలలో డంపింగ్ యార్డ్ లులేక గ్రామం వెళ్ళిన వెంటనే రోడ్ల పక్కన చెత్త చెదారంతో గ్రామాలు దర్శనమిస్తున్నాయని, వాటికి డంపింగ్ యార్డ్ లులేక పందులు, కుక్కలు, ఈగలమోతతో పలు అనారోగ్యాలకు తావిస్తుందని ఊరికి దూరంగా ఎక్కడైనా ఖాళీ ప్రదేశాలు చూడాలని కార్యదర్శులకు సూచించారు.పలు గ్రామాల్లో స్మశాన వాటికలు శిథిలావస్థకుచేరిఅస్తవ్యస్తంగాతయారయ్యాయన్నారు.వాటి పరిష్కారదిశగా ప్రత్యేక నిధులను తీసుకొచ్చి,అలాగేనియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, సాగనీరు, వీధిలైట్లు,వంటి పలు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులను సమకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు.రాజానగరం నియోజకవర్గాన్ని రాబోయే రోజుల్లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకుగ్రామాలలో చేయవలసిన అభివృద్ధి పనులపై అధికారులు పూర్తి సమాచారం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.అశోక్ కుమార్, నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను,జనసేన నాయకులు కడలి వెంకటేశ్వరరావు, రొంగలి శ్రీను, మేడిశెట్టి శివరాం, కిమిడి శ్రీరామ్, జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు మండల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మహాత్మ జ్యోతిరావ్పలే ఆశయ సాధనకు కృషి



**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా )** :మహాత్మ జ్యోతిరావూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల శంకరయ్య తెలిపారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని కాలేజీ సర్కిల్లోనున్న మహాత్మ జ్యోతిరావ్పూలే విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల శంకరయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావ్ పూలే అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని సూచించారు. బీసీల ఉన్నతికి నిరంతరం శ్రమించారని అలాంటి మహనీయుడుని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డె తిరుపతయ్య, సహాయ కార్యదర్శి బి.వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు బండి వెంకటేష్, ఉపాధ్యక్షులు రవి, జంగమన్న, సహాయ కార్యదర్శి తిరుపాలు, కోశాధికారి కొండయ్య, డైరెక్టర్లు అన్నం లక్ష్మీనారాయణ. వెంకట్రాముడు, శంకరయ్య, నారాయణ, సత్యం, ఈశ్వరయ్య, నాగేంద్ర, శివయ్య, నరేష్, గుండా పుల్లయ్య, చంద్రశేఖర్. లక్ష్మీనారాయణ. భాను తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బాపూలే కుల వివక్షత పై పోరాడిన వ్యక్తి

### ఏపీ వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య

**అనంతపురం, ఏప్రిల్ 11న్యూస్** మహాత్మా జ్యోతి బాపూలే కుల వివక్షత పై పోరాడిన సంఘసంస్కర్త అని ఏపీ వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య కొనియాడారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసామాన్యుడిగా జన్మించినా సామాజిక విప్లవానికి నాంది పలికినటువంటి వ్యక్తి అన్నారు. ఆనాటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని ప్రభావితం చేసినటువంటి వ్యక్తి జ్యోతిబా పూలే అని, తన రచనలలో పూలేని అభినందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఆనాటి పరిస్థితుల్లో వర్ణ వివక్ష, కుల వివక్ష ఉన్నటువంటి రోజుల్లో వాటికి వ్యతిరేకంగా నిలిచి, బాల్య వివాహాలను, వితంతు వివాహాల వంటి సామాజిక రుగ్మతల పట్ల చైతన్యం చేసినటువంటి వ్యక్తిగా నిలిచారన్నారు. వెనుకబడిన కులాలను ముందుకు తీసుకొచ్చే విధంగా ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.వి. హరికృష్ణ, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి. నాగప్ప, జిల్లా నాయకులు సి. రాజు, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు సి. రాము తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూలే జయంతి వేడుకలు



**ముమ్మిడివరం, ఏప్రిల్ 11** నగర పంచాయతీ పరిధిలోని పోలమ్మ చెరువు గట్టున జై బుద్ధ పార్క్ నందు బుద్ధుని విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిభ పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయవాది వడ్డి నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సి ఐ ఎం. మోహన్ కుమార్ పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పూలే చేసిన సేవ దేశం గర్వించ దగిన సమానత్వానికి నాంది అని, అలానే బ్రాహ్మణిజాన్ని, మూఢ నమ్మకాలపై, అంటరానితనని పై అలుపెరుగని పోరాట% చేసిన వ్యక్తి అని అన్నారు, అంబేద్కర్, పూలే, సావిత్రి భాయ్ పూలే ని, కబీర్ బుద్ధుని ఆదర్శంగా తీసుకొని రాజ్యాంగం లో సామాజిక న్యాయ సమసమాజం కొరకు ప్రాథమిక హక్కులు కల్పించి స్త్రీ పక్ష పతిగా ప్రపంచం గర్వించేందుకు రాజ్యాంగాన్ని రచించారని , పూలే ఆశయాలు ఆశించి వర్ధిల్లాలి అని నినాదించారు. ఈ కార్యక్రమంలో మాతా రమా భాయ్ అంబేద్కర్ మహిళా సంఘం అధ్యక్షురాలు పుణ్యమంత రజనీ కాశి బాబు జగజీవన రావు బడుగు జేమ్స్ పాల్ పి వి చక్రవర్తి కాశి సింహాద్రి వరియా,బొజ్జ బాలకృష్ణ, దోనిపాటి ఆంజనేయులు,గోడి భాస్కర రావు,పలివేల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198 వ జయంతి ఉత్సవాలు





**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 11వ తేదీ, ) :** జంగారెడ్డిగూడెం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుత రామయ్య గారి అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 98వ జయంతి సందర్భంగా ఏలూరు రోడ్డు బస్టాండ్ దగ్గరలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పూల మాలలు వేసి కణ నివాళులర్పించిన జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించేందుకు సామాజిక అసమానతులను రూపుమాపేందుకు పోరాడిని గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పడి వీరాంజనేయులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీవీ ఆర్ చౌదరి కౌన్సిలర్లు పి పి ఎన్ చంద్ర రావు, వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అయిన వెంకటరమణమూర్తి మరియు వైసీపీ నాయకులు బత్తిని సేన బొమ్మగాని బాబి చిన్న శ్రీను పాల్గొన్నారు

## సామాజిక వివక్షను నిర్మూలించడానికి జ్యోతిభా పూలే చేసిన పోరాటం అందరికి ఆదర్శం



### బిఎస్పి ఇంచార్జి సాకే వినయ్ కుమార్ జ్యోతి బాపూలే

**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా)( ఏప్రిల్11 :** జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా స్థానిక ధర్మవరం పట్టణం లోని పూలే విగ్రహం నికి బీసీ నాయకులు ని కలుపుకొని పూల మాల వేసి నివాళులు అర్పిచ్చాడం జరిగింది ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ19వ శతాబ్దంలో జరిగిన సామాజిక సంస్కరణ ఉద్యమంలో జ్యోతిబా పూలే ప్రముఖ వ్యక్తి. సామాజిక వివక్షను నిర్మూలించడానికి మరియు కుల ఆధారిత అణచివేతకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆయన చురుకుగా కృషి చేశారు. పూలే మహిళల హక్కులు మరియు విద్యకు బలమైన న్యాయవాది. ఆయన మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారుజ్యోతిబా పూలే అవిశ్రాంత కృషి భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి పునాది వేసింది. ఆయన బోధనలు మరియు తత్వశాస్త్రం సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడుతున్న తరతరాలుగా కార్యకర్తలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. పూలే కృషి దళిత ఉద్యమం మరియు మహిళా హక్కుల ఉద్యమం వంటి తదుపరి సామాజిక సంస్కరణ ఉద్యమాలకు ప్రేరణనిచ్చింది, ఇవి ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో గణనీయంగా దోహదపడ్డాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బియస్పాపి నాయకులు ఓము సాకే అనిల్ శివయ్య యసి జనసంగం రాష్ట ఇంచార్జి రామ్ ప్రసాద్ సిపిఐ కుళ్లాయప్ప, బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.



**ఏప్రిల్ 11, ఏలూరు,** తన పుట్టినరోజు సందర్భంగా సామాజిక మాధ్యమాల ద్వారా, నేరుగా ఫోన్ చేసి, ఇతరత్రా మార్గాల్లో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలు, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను విరివిగా చేపట్టడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమైన కార్యక్రమం ఉండటం వల్ల తన జన్మదినం సందర్భంగా పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో లేనని, వచ్చే ఏడాది తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ తనను ఒక బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా ఆదరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందించడాన్ని జీవితంలో మరిచిపోలేనని, ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## జంగారెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు





**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 11వ తేదీ** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ జంగారెడ్డిగూడెం టౌన్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ దగ్గర 198వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## జంగారెడ్డిగూడెం పట్టణ మాస్టర్ ప్లాన్ పరిశీలించిన శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్





**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 11వ తేదీ**

జంగారెడ్డిగూడెం పట్నంలో భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం తో పాటు, పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి సంబంధించి మ్యాపును పరిశీలించిన శాసనసభ్యులు సొంగారోషన్ కుమార్,

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రధాన రహదారుల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ మరియు ఇతర గ్రామాలతో అనుసంధానం చేసే అంశాలను శాసనసభ్యులు రోషన్ కుమార్ కు పట్టణ ప్రణాళిక అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణము భూసేకరణ రహదారుల విస్తరణ పనులకు సంబంధించి 10 కోట్ల రూపాయలతో ప్రతిపాదనస రూపొందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## వేగుళ్ళ చొరవ తో పరిష్కారమైన మద్యం షాప్ వివాదం





### షాప్ తొలగించాలంటూ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వేగుళ్ళ

**మండపేట ఏప్రియల్ 11:** మండపేట సప్తగిరి షాప్ వద్ద నెలకొన్న మద్యం షాప్ వివాదం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చొరవతో ఎట్టకేలకు పరిష్కారమైంది. గత 21 రోజులుగా ఇక్కడ మహిళలు మద్యం షాప్ తొలగించాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. కాగా ఇటీవల ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా కర్ణాటక వెళ్లిన ఎమ్మెల్యే వేగుళ్ళ వచ్చిన వెంటనే ఈ అంశంపై దృష్టి సారించారు. శుక్రవారం టెంట్ వద్దకు చేరుకున్న ఆయన ఎక్సైజ్, పోలీసు అధికారులను అక్కడికి రప్పించి వారితో చర్చించారు. నిర్వాహకులతో నూ మాట్లాడారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ చట్ట ప్రకారం అయితే అక్కడ షాప్ నిర్వహించుకునే అవకాశం వారికి వుందన్నారు. అయితే మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని షాప్ ను అక్కడ నుండి తొలగించాలని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో శిబిరం వద్ద సందడి నెలకొంది. జై వేగుళ్ళ జై జై వేగుళ్ళ నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తిపోయింది. మొత్తానికి వేగుళ్ళ చొరవతో వివాదం పరిష్కారం కావడంతో మహిళలు ఆందోళన విరమించారు.

# రాష్ట్రానికి మేలు చేయకున్నా పర్వాలేదు, విధ్వంసం చేయకుండా ఉంటే చాలు

## సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణకి,తెలంగాణ ప్రజలకి మేలు చేయకున్నా పర్వాలేదు కానీ మేము చేసిన అభివృద్ధిని విధ్వంసం చేయకుండా ఉంటే చాలు అని శుక్రవారం తన ఆవాసంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణా నది జిల్లాలు ఆంధ్ర తెలంగాణ వాటా గురించి మాట్లాడుతూ శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ లైనింగ్ పనుల వల్ల, కృష్ణా నదిపై ఏపీ చేపట్టిన ప్రాజెక్టుల మూలంగా తెలంగాణకు సంభవించే నష్టాలు ఒకటిగా వివరిస్తూ సుదీర్ఘంగా మాట్లాడారు.శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు ఏపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల కెనాల్ సామర్థ్యం గణనీయంగా 44,000 క్యూసెక్కుల నుండి 89,762 క్యూసెక్కులకు పెరుగుతుందనికెనాల్ సామర్థ్యం పెరగడం వల్ల ఏపీ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం నుండి ఎక్కువ నీటిని రాయలసీమ ఎత్తిపోతల పథకం ఇతర ప్రాజెక్టులకు తరలించే అవకాశం ఉందనిఇది కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ ప్రాజెక్టులకు నాగార్జునసాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు నీటి లభ్యతను తగ్గిస్తుంది.ముఖ్యంగా వర్షాభావ సమయాల్లో .తెలంగాణలోని రైతులు సాగునీటి కొరతను ఎదుర్కొంటారు. ఇది వ్యవసాయ ఉత్పాదకతను దెబ్బతీస్తుంది.శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వ తగ్గడం వల్ల తెలంగాణలోని విద్యుత్ ఉత్పాదన మరియు ఇతర నీటి ఆధారిత కార్యకలాపాలు పూర్తిగా దెబ్బతినవచ్చు.బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ (కే డబ్ల్యూ డీటీ – తీర్పు కృష్ణా నది జలాల పంపిణీపై కీలకమైనది. ఏపీ ప్రభుత్వం ఈ తీర్పు తెలంగాణకు అనుకూలంగా వస్తుందని భావిస్తూ, కెనాల్ లైనింగ్ పనులను నిబంధనలకు విరుద్ధంగా చేపడుతుంది. కే డబ్ల్యూ డి టి– తీర్పు ఏపీ మరియు తెలంగాణ మధ్య నీటి కేటాయింపును సమీక్షిస్తుంది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు తెలంగాణకు ఎక్కువ నీటిని కేటాయిస్తే, రాయలసీమ మరియు ఇతర ప్రాంతాలకు నీటి లభ్యత తగ్గుతుందని. అందుకే, తీర్పు అమలు కాకముందే ఎస్సార్ ఎం సి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఎక్కువ నీటిని స్వాధీనం చేసుకోవాలని ఏపీ భావిస్తున్నది ఆయన అన్నారు.ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్, 2014 ప్రకారం, కృష్ణా బేసిన్‌లో కొత్త ప్రాజెక్టులు లేదా సామర్థ్య విస్తరణలు %ఖ=వీడీ% మరియు అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా చేపట్టకూడదు. అయినప్పటికీ, ఏపీ ఎస్ఎంఎస్సి లైనింగ్ పనులను గుట్టుగా చేపట్టడం ఈ నిబంధనలనుఉల్లంఘించడమేఅని,ఏపీలోని టీడీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో రాజకీయంగా బలపడడం కోసం, నీటి లభ్యతను పెంచే ప్రాజెక్టులను వేగవంతం చేయాలని భావిస్తున్నది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మనుగడ ఏపీలోని టీడీపీ మద్దతు మీద ఆధారపడిన నేపథ్యంలో దానిని అవకాశంగా తీసుకుని ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం జలదోపిడీకి పాల్పడుతున్నది. కేంద్రం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేఆర్ఎంబీ ఏపీ ప్రయత్నాలను నిలువరించడం లేదుమరోవైపు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈవిషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది.ఇప్పటికే నాగార్జున సాగర్ కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లినా, శ్రీశైలం నుండి, నాగార్జున సాగర్ నుండి కేటాయింపులకు అదనంగా నీటిని కొల్లగొడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు.కృష్ణా నదిపై ఆంధ్రప్రదేశ్ (ఏపీ) ప్రభుత్వం 2014 తర్వాత చేపట్టిన ప్రాజెక్టులు మరియు ఎత్తిపోతల పథకాలతో పాలమూరు జిల్లాకు కలిగే నష్టాలుఏపీ చేపట్టిన ఎత్తిపోతల పథకాలతో ముఖ్యంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం, శ్రీశైలం జలాశయం నుండి గణనీయమైన నీటిని తరలిస్తాయి. దీంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి తెలంగాణ ప్రాజెక్టులకు నీటి నీటికొరత ఏర్పడుతుంది. 2014 తర్వాత ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై చేపట్టిన పథకాలురాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం):శ్రీశైలం జలాశయం నుండి కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు నీటిని ఎత్తిపోసే పథకం. ఈ పథకం కింద శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ సామర్థ్యాన్ని 44,000 క్యూసెక్కుల నుండి 89,762 క్యూసెక్కులకు పెంచే లైనింగ్ పనులు చేపట్టారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ:శ్రీశైలం జలాశయం నుండి బనకచెర్ల రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు నీటిని సరఫరా చేసే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44,000 క్యూసెక్కుల నుండి 80,000 క్యూసెక్కులకు పెంచే పనులు చేపట్టారు.వెలిగొండ ప్రాజెక్టు కృష్ణా నదిపై శ్రీశైలం జలాశయం నుండి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు నీటిని సరఫరా చేసే బహుళార్థసాధక ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు కింద 43.5 టీఎంసీ నీటిని ఎత్తిపోస్తారు.చింతలపూడి ఎత్తిపోతల పథకంకృష్ణా నది నుండి పశ్చిమ గోదావరి మరియు కృష్ణా జిల్లాలకు నీటిని ఎత్తిపోసే పథకం. ఈ పథకం కొత్త ఆయకట్టును సృష్టించడంతో పాటు ఇప్పటికే ఉన్న ఆయకట్టును స్థిరీకరిస్తుంది.శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు:శ్రీ శైలం కుడి మెయిన్ కెనాల్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసేందుకు లైనింగ్ పనులు చేపట్టారు, దీని ద్వారా రాయలసీమకు ఎక్కువ నీటిని తరలించవచ్చు అని వారి ఆలోచనలు ఉన్నాయని వీటన్నిటినీ కాంగ్రెస్ ప్రభుత్వము చూస్తూ కూర్చుందని ఆయన అన్నారు.



# ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న ఏఐఎఫ్‌బీ నేతలు



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, ఏప్రిల్ 11 :** బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ చేపట్టిన ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొంకూరి సురేందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ధనికులు మరింత ధనికులుగా,పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, వైద్య,ఉపాధి రంగాల్లో అవకాశాలు లేక యువత వలసలు వెళ్తున్నారని,అధిక ధరలు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఏఐఎఫ్‌బీ పార్టీ ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ మార్చ్‌లో ఏఐఎఫ్‌బీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బండ సురేందర్‌తో పాటు కళ్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి బాపూలేకునివాళులు అర్పించిన కార్పొరేషన్ అధికారులు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** మహాత్మా జ్యోతి బాపూలే జయంతి పురస్కరించుకొని శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు,అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు,సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ,సంపత్ సీనియర్ అకౌంటెంట్లు రాజ్ కుమార్, రవి తేజ,జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ ఘనంగా జయంతి వేడుకలు..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 11:** మందమర్రి పట్టణం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి, కేక్ కట్ చేయడం జరిగింది.యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ... అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన,అణగారిన కులాలకు విద్యను అందించడంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఎంతో పోరాటాలు చేయడం జరిగింది. ఆ మహనీయుని స్ఫూర్తి వల్లనే విద్య ఒక్కటే యువత జీవితాలను మారుస్తుందని తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,బియ్యపు రవి కిరణ్,సొత్కు ఉదయ్,రామసాని సురేందర్,ఒజ్జ గణేష్, నెరువట్ల సుజిత్,సాధుల చింటూ,అన్వేష్,రాజేష్ ,మహేందర్,కిరణ్,అష్రాఫ్,సతీష్ మరియు ఆటో యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# భారతీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే



## మందమర్రి జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో..

## జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 11:** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణం జాతీయ సంక్షేమ బీసీ సంఘం ఆధ్వర్యంలో.. ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల సందర్భంగా, బీసీ సంఘం నాయకులు కలిసి సింగరేణి మనోవికాస్ పాఠశాలలో మరియు మార్కెట్లో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి డా. నీలకంఠేశ్వరరావు, అలాగే మందమర్రి సెకండ్ ఎస్.ఐ నూనె శ్రీనివాస్ కలిసి, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్ల పంపిణీ,దాదాపు 200 మందికి మజ్జిగ కూడా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మందమర్రి జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్ మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే జన్మదిన కార్యక్రమానికి పురస్కరించుకొని,బీసీ సంఘం నాయకులు కు బీసీ సంఘం కార్యకర్తలు కు ప్రతి కుల సంఘ నాయకులకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ..అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్ధరణకు కృషి చేసాడు.లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను,అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు.విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే. జ్యోతిరావు పూలే కు బిసి సంఘం తరపున ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ మందమర్రి జాతీయ బీసీ సంఘంతరుపు నుండి ప్రభుత్వానికి విన్నపించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో..జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్, ఉప అధ్యక్షులు పోల్ శ్రీనివాస్,బొలిశెట్టి రాజయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ బీర వేణుగోపాలరావు, ముఖ్య సలహాదారుడు రామస్వామి, శేఖర్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ గాండ్ల సంజీవ్, సతీష్ బాబు, పెండ్యాల గౌతం చారి, భోజన పెల్లి రవీందర్,పోల్ సంపత్, పవన్ కుమార్ ,మునిశెట్టి సత్యనారాయణ, మాడ గోని శంకర్,బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామం లోని పి వి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో, మధ్యాహ్నం 12:30 నిమిషాలకు, పలుస శ్రీకాంత్ గౌడ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించనున్న టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి, అనంతరం వెల్దండ మండల కేంద్రంలో మధ్యాహ్నం 2:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిమ్మూల తిరుపతి రెడ్డి కుమారుడు అల్వాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరుగుతుంది. అనంతరం కల్వకుర్తి పట్టణంలో సాయంత్రం 5:30 గంటలకు హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొననున్నారు కావున ప్రింట్ %ౘ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొనగలరు.

# వక్ఫ్ బిల్లును రద్దు చేయాలి

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని ముస్లిం వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ముస్లిం లకు చెందిన బట్టల దుకాణలు, చెప్పుల దుకాణాలు, జనరల్ స్టోర్స్, పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు, పంక్చర్ షాపులు, హొటల్లు,ఆటో స్టోర్స్, స్వచ్ఛందంగా తమ షాపులు మూసివేసి బందు నిర్వహించి తమ నిరసన ను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ముస్లిం వ్యాపారులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే దంపతుల పేరు పెట్టాలి



బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్.

**అగ్నిధారన్యూస్, తలమడుగు :** రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కు అందిస్తున్న ప్రభుత్వ పథకాలకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల పేర్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్ అన్నారు.. శుక్రవారం మండలంలోని కుచులపూర్ గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం, మాలి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు... ఈ సందర్భంగా మండల నాయకులతో కలిసి ఫూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పూలే దంపతులు చేసిన సేవలను కొనియాడారు... దంపతులకు భారతరత్న అవార్డు ఇవ్వాలనిన్నారు.. ప్రభుత్వ కళాశాలలకు, పాఠశాలలకు, పేదలకు అందిస్తున్న పథకాలకు పూలే దంపతుల పేర్లు పెట్టాలన్నారు...ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం, మాలీ సంఘము నాయకులు జనార్దన్, దీపక్, వామన్, రాములు, విజయ్, కిషన్, శంకర్, ఉత్తమ్, పోచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో.. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 11 :** మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా.. మందమర్రి పట్టణం లో జాతీయ బిసి సంఘం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ ఆధ్వర్యంలో..ముఖ్య అతిధిగా,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నీలకంటేశ్వరరావు, మరియు ఏ ఎస్ ఐ నూనె శ్రీనివాస్ మహనీయునికి ఘన నివాళులు అర్పించి, మనోవికాస్ స్కూల్ లో.. వికలాంగులతో కేక్ కట్ చెపించి,పండ్ల పంపిణి కార్యక్రమం అనంతరం,మార్కెట్ సెంటర్ లో మజ్జిగ పంపిణీ చేసిన జాతీయ బీసీ సంఘం నాయకులు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com